## చిన్న కథ

# "దేశం కోసం"

—రావల్ కోల్ మధుసూధన్

అది ఇండియా పాకిస్తాన్ మధ్య యుద్ధం జరుగుతున్న రోజులు.

అది ఇండియా పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతం పోరాటం భీకరంగా సాగుతోంది. ఎటు చూచిన భీభత్సం. ఫిరంగి మోతలు, ఆహాకారాలు.

సరిహద్దు ప్రాంతంలోని ఒక గ్రామంలో, చాలమట్టుకు ప్రజలు ఖాళీచేసి వెళ్ళిపోయారు. ఒకటి రెండు కుటుంబాలు మాత్రము దేవునిపై భారము వేసివుండిపోయారు వాళ్ళకు ప్రాణాలమీద తీపివుంది. కాని వాళ్ళు ఖాళీచేసి వెళ్లే స్థితిలో లేరు. అందులో ఏకుటుంబం మరీనూ!

వ్యవసాయం చేసుకు నిజీవించె కుటుంబం. ఇంటి పెద్ద ముసలతను, అతనికి ఇద్దరు కొడుకులు, పెద్దవాడు మిలటరీలో చేరి యుద్ధం చేస్తున్నాడు చిన్నవాడు తండ్రికి చేదోడుగా వుంటూ వ్యవసాయం చూసుకుంటున్నాడు భార్య ఇంట్లోవుండి పనులుచూసుకుని రోజు, వారికిఅన్నం తీసుకెళ్తుంది కాని చిన్నవాడుసుస్తిచేసి మంచాన పడ్డాడు. తీవ్రమైన జ్వరం నడవలేడు, అతన్ని విడిచి తల్లిదండ్రులు వెళ్ళలేరు. అతన్ని పట్టుకెళ్లే సత్తువ వాళ్ళకు లేదు

ఒకరోజు సాయంత్రం ఎవరో తలుపు తట్టుతున్న శబ్దంతో ఇంట్లోవాళ్ళంత అదిరిపోయారు. "త్వరగా తలుపు తెరవండి" బయటినుంచి ఎవరో అరిచారు.

ముసలతను భార్య వైపు దీనంగా చూశాడు. శత్రుసైనికులు వచ్చారు అనుకున్నారు వారిగుండెలు దిగజారాయి కొడుకు మంచములోనుంచి అతి ప్రయాసపడుతు లేచికూర్చున్నాడు.

బయట్నుంచి తలుపుచప్పుడు అధికమయింది. ఏదో నిర్ణయించుకున్నట్లు ముసలతను వెళ్ళి తలుపు తెరిచాడు ఎదురుగా రక్తసిక్తమైన దుస్తుల్లో "కమాండర్" ముసలతన్ని తోసుకొని లోపలి కొచ్చి తలుపువేశాడు. అందరు ఆశ్చర్యంగా మాటరాకుండా అతన్ని చూస్తున్నారు.

మీరేమి భయపడకండి. "నేను మన దేశపు కమాండర్ని" శత్రువులు. దొంగచాటుగా వచ్చి మన స్థావరంపై దాడి చేశారు, చాలమంది మన సైనికులు చనిపోయారు నేను వాళ్ళకు చిక్కకుండా తప్పించుకున్నాను ప్రాణభయంతో కాదు. నేను వాళ్ళకు దొరికితె నన్ను చంపెస్తారు. అయినా పరవాలేదు' కాని ఒక ముఖ్య సమాచారము నాకు తెలిసింది అదిత్వరగా మన "జనరల్"కు తెలియచేయాలి. ఆ తర్వాత నేనేమైన పరవాలేదు, ఆయాసంతో అతను చెప్పాడు

"అయితే ఇప్పుడేం చెద్దాం! ముసలతను బెంగారుగా అడిగాడు"

ఏం చేయాలో తోచటంలేదు శత్రువులు చుట్టుముట్టెశారు కొద్దిసేపట్లో ఇక్కడికి కూడా రావొచ్చు.

ముసలతను, అతని భార్య వోసిళ్ళయాకొచ్చినట్లు ఇద్దరు ఏదోమాట్లాడుకుని కమాండర్ దుస్తులుతీయించి తమ కొడుక్కి వేయించారు, అతనిదుస్తులు, కమాండర్ వేసుకున్నాడు, అతనికి అయోమయంగా వుంది

ఇంతలో తలుపుచప్పుడు అందరు స్థానువులైపోయారు.

ముసలతను ధైర్యముచేసి వెళ్ళి తలుపు తీశాడు అంతే బిలబిలమంటు శత్రుసైనికులు లోనికి జొరబడ్డారు.

"కమాండర్" కిధర్ హై" పాక్ సైనికుడు గర్జించాడు. "అయినా ఎవరు చప్పుడు చేయలేదు"

"నయి బోలేతో సబ్‌కో మార్ దాలిగే" తిరిగి గర్జించాడు.

ముసలతను రెండుచేతులు జోడించి మమ్మల్ని చంపొద్దు" చెప్తాను అదిగో నిండా దుప్పటకప్పుకుని పడుకున్నాడే ఆయనే కమాండర్ వీడు నా కొడుకు నడవలేడు, భయంతో చెప్పాడు,

ఒక సైనికుడు వెళ్ళి దుప్పటి లాగేశాడు. "స్పృహలేకుండా పడివున్నాడు కమాండర్" అంతే శత్రుసైనికుని చేతిలోని తుపాకి నిప్పురవ్వలు కురిపించింది. కమండర్ బాధగా మూలిగి ప్రాణాలు విడిచాడు ముసలామె కెవ్వునఅరిచింది ముసలతని కంట్లోంచి ఏకధారగా వర్షపాతం జేకూబ్ కాబహ్వా మర్ గయా, తుమ్‌లోగ్ మత్ రోయో, తూమారే కోనయి మారేంగే, గర్జించాడు. సైనికుడు, అందరు బయటకు వెళ్ళిపోయారు.

అంతవరకు బాధనంత గుండెలోనే దాచుకన్న ముసలివాళ్ళ కొడుకులాగ నటించిన కమాండర్ లేచి నుంచోని రెండుచేతులు జోడించి," నన్ను క్షమించండి" నాకోసం మీసొంత బిడ్డను దేశంకోసం బలిచ్చారు మీరు పుణ్యమూర్తులు, మీకోసం. ఈదేశం ఎంతో ఋణపడివుంది ఎనలేని త్యాగంచేసారు, ఆలస్యం చేయకూడదు. నేను వెళ్ళాలి. త్వరగా ఇక్కడికి మన సైనికులు వచ్చేటట్లు చేస్తాను, అని చటుక్కున వంగి ఇద్దరి కాళ్ళకు నమస్కరించి జైహింద్ అంటూ చీకట్లో కలిసిపోయాడు ★